# జేజిమామయ్య పాటలు

# రచన - శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

ప్రస్తుతానికి కొన్నే ఉన్నా, కాలక్రమేణా మిగతావి కూడా ప్రచురించటానికి ప్రయత్నం జరుగుతుంది. ఈ పాటలు ఇలా ఇక్కడ ప్రచురించటం ఎవరికయినా అభ్యంతరాలు ఉంటే తెలియపర్చమని విన్నపము. కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ, క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడినుంచి తొలగించబడుతుంది

వంశీ

# తాయిలం

ఆటలు ఆడీ పాటలు పాడీ అలసీవచ్చానే
తియ్యతియ్యని తాయిలమేదో తీసిపెట్టమ్మా

పిల్లిపిల్లా కళ్ళూమూసి పీటా ఎక్కిందీ
కుక్కపిల్లా తోకాడిస్తూ గుమ్మామెక్కిందీ

కడుపులోనీ కాకీపిల్లా గంతులేస్తోందీ
తియ్య తియ్యని తాయిలమేదో తీసిపెట్టమ్మా

గూటిలోని బెల్లం ముక్కా కొంచెం పెట్టమ్మా
చెటాలోని కొబ్బరి కోరూ చారెడు తియ్యమ్మా

అటకామీది అటుకుల కుండా అమ్మా దింపమ్మా
తియ్య తియ్యని తాయిలమేదో తీసిపెట్టమ్మా



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com

# బువ్వ

కాకీ కాకీ హాష్

కాకీ కాకీ రాకే రాకే

పాపాయి బువ్వ తింటోంది

కాకీ కాకీ హాష్

వెండి గిన్నెలో పప్పు బువ్వా

గుంజు గుంజు గుంజు గుంజు

గోరు గోరు గోరు గోరు

కంచం అంచున రాసే

గోరు గుజ్జూ తీసీ

గుజ్జూ నోటికి పూసీ

బుజ్జీ నోట ఆం

అత్తాముద్దా ఆ ఆ ఆ

ఆ ఆ ఆ - ఆం

అమ్మా ముద్దా ఆ ఆ ఆ ఆ

ఆ ఆ ఆ - ఆం

కాకి కాకి రావే రావే రావే

బుక్కి ముద్దా తినిపోవే

# డీడిక్కు

డీ డీ డీ డీ డీ డిక్కు
డీకా డీకా వేడెక్కు
డీ డీ డీ డీ డీ డిక్కు
డీకా డీకా వేడెక్కు

పాపబుట్టా నాన్న బుట్టా
డీకొంటున్నా యెల్లాగట్టా
పాముబుట్టా మంచిబుట్టా
ఎవరయినా చెప్పండట్టా |డీ|

పాపబుట్టా నాన్న బుట్టా
నాన్నబుట్టా పాముబుట్టా
మంచిబుట్టా మేడెక్కు
పాముబుట్టా తాడెక్కు |డీ|

పిల్లిబుట్టా పిట్టబుట్టా
డీకొంటున్నా యెల్లాగట్టా
పిచ్చిబుట్టా మంచిబుట్టా
ఎవరయినా చెప్పండట్టా ।డీ।

పిట్టబుట్టా మంచిబుట్టా
పిల్లిబుట్టా పిచ్చిబుట్టా
మంచిబుట్టా గూడెక్కు
పిచ్చిబుట్టా గోడెక్కు ।డీ।

# దోబూచి

దోబూచి దోబూచి

కళ్ళు రెండూమూచేచి

అమ్మకొంగులోదాచేచి

దోబూచి దోబూచి

నాన్నా పెడీ పాపాయి

కన్నాడేడీ కన్నాడు

బూచాడు బూచాడు

బూచాడంటే బదుమేచి

కళ్ళకి గంతా తీచేచి

చీ చీ చీ చీ చీ చీ

చీ చీ అంటే చిగ్గచీ

పక పక పక పక నవ్వేచి

దోబూచి దోబూచి

# పాపాయి నవ్వు

కిల కిల కిల కిల

కిల కిల లాడే పాపాయి నవ్వులూ

తళ తళ తళ తళ

తళ తళ లాడే రత్నాల రవ్వలూ

సిగ్గుల పాపాయి

చిన్ని బుగ్గల్లూ

చిన్నారి తామర

చిట్టి మొగ్గల్లూ

పాపాయి మెడలో

ముత్యాలదండా

పాపాయిమొలలో

మొహిరీల పేరూ

గల గల గల గల

గల గల లాడే గజ్జెల్ల మువ్వలూ

కల కల కల కల

కల కల లాడే బంగారు పువ్వులు

# ఎలాగొచ్చావు

ఎలాగొచ్చావురా తమ్మూ
నిన్నెవరిచ్చారురా అమ్మకి ||ఎలా||

అమ్మాజేజికి దణ్ణం పెడితే
అమ్మకి జేజి నిన్నిచ్చిందా
ఆసుపత్రిలో మంతరసానీ
అందుకొని అమ్మకి ఇచ్చిందా ||ఎలా||

బొట్టుపెట్టెలో బంగరు పాపను
పెట్టి అమ్మకి ఎవరిచ్చారో
బోసినవ్వుల బుజ్జీపాపను
చూసీ అంతా మురిసేవారే ||ఎలా||

చేతులు మాతాత పోలికట
మూతీ మా నాన్న పోలికట
ముక్కూ మా అవ్వ పోలికట

కళ్ళూ మా అమ్మ పోలికట ||ఎలా||

ఎల్లాగొచ్చావురా తమ్ముా
నిన్నెవరిచ్చారురా అమ్మకి

# చల్ చల్ గుఱ్ఱం

చల్ చల్ చల్ చల్
చల్ చల్ గుఱ్ఱం
హల్ హల్ హల్ హల్
హల్ హల్ గుఱ్ఱం

తాతా బొజ్జా గుఱ్ఱం ఐతే
మంచీ కథలూ చెప్తుతాడు
మామా భుజమే గుఱ్ఱం ఐతే
మంచి పెళ్లీ చేస్తాడు

ఊరుల్ పల్లెలు దేశాల్ చూస్తా
అమ్మకి మంచి చీరలు తెస్తా
తాతకి చక్కని శాలువ కొంటా
మామకి అంచుల పంచెలు కొంటా

నాన్నకి మంచిచేతికర్రా

చెప్పులజోడూ తెచ్చి ఇస్తా

చల్ చల్ చల్ చల్

చల్ చల్ గుఱ్ఱం

హల్ హల్ హల్ హల్

హల్ హల్ గుఱ్ఱం

# బురుకూ బురికీలు

బురుకూ బురికీలు ఓ హొూ

ఎక్కడ దొరికీలు

ముద్దూ పెట్టేవారికి చిట్టీ

బరుకూ బురికీలు |బురుకూ|

ఉక్కా ఉంగేలూ నోటా

ఊరూ చొంగల్లు

ఎక్కడికక్కడె ఉరకలు వేసే

చెంగు చెంగీలు |బురుకూ|

గుప్పీ గుప్పిళ్ళూ మూసీ

విప్పీ దొప్పల్లూ

ఎప్పటికప్పడే వత్తులు వత్తీ

లడ్డూ బరిఫీలు |బురుకూ|

చుబుకూ చుబుకీలూ ఓ హెూ

గబుకూ గబుకీలు

కుడిచే కుడిచే వేళ్ళూ ఊ డీ

ఉలుకూ ఉలుకీలు

చిట్టి తమ్ముళ్ళూ ఓ హెూ

చిన్నా పాపలూ

చీచీ అంటే తెరలూ తెరలూ

బోచీ నవ్వుల్లూ ।బురుకూ।

# దొంగపిల్లి

మ్యావు మ్యావు పిల్లీ
రావె రావె పిల్లీ
ఈ బువ్వ కాస్త తినిపోవె

గోరువెచ్చపాలూ
గుజ్జువెన్నపూసా
బొజ్జనిండా నింపుకొనిపోవె

మ్యావు మ్యావు పిల్లీ
రావె రావె పిల్లీ
ఈ బువ్వ కాస్త తినిపోవె

హాసిదొంగ పిల్లీ
పళ్ళెన్ని కిందా
పడగొట్టి మూల చేరావా

మ్యావు మ్యావు పిల్లీ
పోపె పోపె పిల్లీ
ఈ బువ్వ నీకు కాదులేవే

# అమ్మా వెతుక్కో

నాన్న కోటు వెనకా
నక్కి కూచుంటా
అమ్మ వెతుక్కోమంటాను

అమ్మ వెతకలేకా
అటూ ఇటూ చూస్తే
కాళ్ళా గజ్జెలు ఘల్లు
ఘల్లు మనిపిస్తా
కొద్దిగా వంగి కనిపిస్తాను

అమ్మ నన్ను చూసీ
పట్టుకోవస్తే
అందకుండ పారిపోతాను

ఇంద ఇంద పాపా
ఇంద తాయమంటూ
అమ్మ నావెంట వస్తుంది

అమ్మచేతిలోనీ

తాయాన్ని చూచీ

అట్టట్టే దొరికిపోతాను

# పిచికమ్మా

పిచికమ్మా ఓ పిచికమ్మా
కిచ కిచ మంటూ ఏమీ కథలూ
పిచికమ్మా చెపుతావో మరిచెప్పమ్మా

కొమ్మమీద కనిపిస్తావే
కమ్మకమ్మగా కూస్తావే
కిటికీ పైనీ వాలీ చెవిలో
కిచ కిచ మంటూ ఏమి కథలు
చెపుతావో మరి చెప్పమ్మా

పిచికమ్మా ఓ పిచికమ్మా
అమ్మా బియ్యం ఏరుతు ఉంటే
నమ్మాకంగా పక్కన చేరీ
ముక్కున గింజా కరుచుకోనీ
చటుక్కున నువ్వెగిరిపోతావ్

కిచకిచ మంటూ ఏమీ కథలూ

చెపుతావో మరి చెప్పమ్మా

పిచికమ్మా ఓ పిచికమ్మా

Keywords: jEjimAmayya pATalu, jEji mAmayya pATalu, bAlAntrapu rajanIkAnta rAo, piccuka, tAyilam, donga pilli, chal chal gurram, pApAyi navvu, dObUci, dOboochi, DeeDikku, Dee Dikki, DeeDikki